క్లుప్తంగా

నామ సంకీర్తనతో మోక్షం



విష్ణు సహస్రనామ పారాయణంలో పాల్గొన్న భక్తులు

బేతంచెర్ల: భగవంతుని దృష్టిలో అందరూ సమానమేనని, పేద, ధనిక తార తమ్యం ఉండదని నామ సంకీర్తనచే మోక్షం పొందవచ్చని పూదోట ఆశ్రమ నిర్వాహకులు గుండాగోపాలు, గౌరి హుసేన్‌రెడ్డి, భజనకృష్ణయ్య, డాక్టర్ నరసింహులు తెలిపారు. పట్టణంలోని పూదోట ఆశ్రమంలో లోక కళ్యాణార్థం చేపట్టిన విష్ణు సహస్రనామ సోత్ర సామూహిక పారాయణం గురువారం సాగింది. భక్తులకు అన్నదానం చేసేందుకు దాతలు కాశీనాథ్, మహేష్, శ్రీనివాసరెడ్డి, లక్ష్మణ స్వామి, మద్దిలేటిస్వామి ఆలయ చైర్మన్ రామచంద్రుడు, మాజీ చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, మల్లు హుసేన్‌రెడ్డి, రాఘవరెడ్డి, మధు శేఖర్, కిశోర్‌బాబు, రాజేష్, శ్రీనివాసులు, శ్రీకాంత్, మద్దిలేటి, సుధాకర్ రూ. 75 వేలు విరాళం అందజేశారు.

బెంచీలు విరాళం



ఆలయం వద్ద ఏర్పాటు చేసిన బెంచీలు

డోన్: పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్న ద్రోణాచలం కొండపై వీరాంజనేయస్వామి భక్తుల సౌకర్యం కోసం దాతలు రెండు బెంచీలను విరాళంగా అందజేసినట్లు ఇన్నర్వీల్ క్లబ్ అధ్యక్షురాలు ఆర్‌టీసీ శాంతి తెలిపారు. ఇక్కడ కొలువైన వీరాంజనేయస్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు కాసేపు సేదతీరేందుకు పట్టణానికి చెందిన రాజకుమారి, భాస్కర్‌శర్మ, ఉమా గణేషన్‌లు బేంచీలను ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ముడియాల శైలజ, శకుంతల, విజయమ్మ పాల్గొన్నారు.

జేసీఎస్ మండల ఇన్‌చార్జ్‌ల నియామకం

బనగానపల్లె: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జేసీఎస్ మండల ఇన్‌చార్జ్‌ల నియామకం వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది. బనగానపల్లె మండలం జేసీఎస్ మండల ఇన్‌చార్జ్‌గా గుండం నాగేశ్వరరెడ్డి, కోవెలకుంట్ల – వి.మధుసూదన్ రెడ్డి, కొలిమిగుండ్ల – ఎం రాజారెడ్డి, అవుకు – టి.సుబ్రమణ్యం, సంజామల మండలం ఇన్‌చార్జ్‌గా డి సుధాకర్‌రెడ్డి నియామకమయ్యారు. **డోన్ టౌన్ :** జేసీఎస్ మండల ఇన్‌చార్జ్‌లను వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం బుధవారం ప్రకటించింది. బేతంచెర్ల మండల ఇన్‌చార్జ్‌గా కుంచ తిరుమలేశ్వరరెడ్డి, పట్టణ ఇన్‌చార్జ్‌గా మహమ్మద్ అజాం, డోన్ మండల ఇన్‌చార్జ్‌గా మల్లెంపల్లె తలారి రామచంద్రుడు, పట్టణ ఇన్‌చార్జ్‌గా కురుకుంద హరి ప్రకాష్, ప్యాపిలి మండల ఇన్‌చార్జ్‌గా బోరా మల్లికార్జునరెడ్డిని నియామకమయ్యారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

బేతంచెర్ల: పేదవాడి సొంతింటి కల నెరవేర్చేందుకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న లేఔట్ కాలనీలకు శ్రీకారం చుట్టారని, లబ్ధిదారులు గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని హౌసింగ్ పీడీ విజయభాస్కర్ నాయుడు సూచించారు. పట్టణంలోని హౌసింగ్ కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో జగనన్న లేఔట్ కాలనీలలో జరుగుతున్న ఇంటి నిర్మాణాల పురోగతిపై పీడీ చర్చించారు. ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలతో నిలిచిపోయిన ఇంటి నిర్మాణాలకు ముందస్తుగా ప్రభుత్వం రూ. 20 వేలు అందజేస్తుందన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి, మన లక్ష్యం మేరకు ఇంటి నిర్మాణాలు పూర్తిచేసేలా చూడలాన్నారు. కార్యక్రమంలో డీఈ రాజశేఖర్, ఏఈ నాగభూషణం, ఏఈ శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రస్తా విషయంలో ఘర్షణ... ఇరు వర్గాలపై కేసు

సంజామల: మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామంలో రస్తా విషయంలో గురువారం కామిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, నెర్లపల్లి రామచంద్ర రెడ్డి మధ్య జరిగిన ఘర్షణలో ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రతాప్ తెలిపారు. కామిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి రస్తా ఉందంటూ.. లేదని నెర్లపల్లి రామచంద్ర రెడ్డి మధ్య వాగ్వాదం పెద్దదై ఇరువర్గాలు కట్టెలు, రాళ్లతో దాడులు చేసుకున్నారు. దీంతో పలువురికి గాయాలు అయ్యాయి. స్థానికులు కలుగజేసుకొని, గాయపడిన వారిని చికిత్స నిమిత్తం కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని ఎస్ఐ తెలిపారు. ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని చెప్పారు.

కంపచెట్ల తొలగింపు

సంజామల: నట్లకొత్తూరు గ్రామంలో విద్యుత్ స్తంభాల వద్ద కంపచెట్లు ఏపుగా పెరిగి విద్యుత్ సరఫరాలకు అంతరాయం ఏర్పడుతుంది. సమస్యలను తెలుసుకున్న సర్పంచ్ యాత శిరీష, వైఎస్సార్‌సీపీ నాయకుడు యాతం రవిప్రకాష్‌రెడ్డి సంత నిధులతో జేసీబీ ఏర్పాటు చేయించి కంపచెట్లను తొలగించారు. దీంతో వారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

త్యాగనిరతి చాటిన బక్రీద్



బనగానపల్లె ఈద్గాలో బక్రీద్ ప్రముఖ్యను వివరిస్తున్న మతగురువు

- భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు
- ఘనంగా ఈదుల్ అజ్‌హా

కోవెలకుంట్ల: బనగానపల్లె నియోజకవర్గంలో గురువారం ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఇబ్రహీం, ఇస్మాయిల్ జబీవుల్లా త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఏటా జిల్‌హాజ్ నెల 10వ రోజున వారి త్యాగాలకు ప్రతీకగా బక్రీద్ పండుగ నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఈదుల్ అజ్‌హాను పురష్కరించుకుని కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన ముస్లిం సోదరులు ఉదయాన్నే కొత్త బట్టలు ధరించి పట్టణ శివారులోని ఈద్గాకు చేరుకుని ఈదుల్ జుహా నమాజ్ చేసుకున్నారు. అదేవిధంగా గ్రామాల్లోని మసీదుల్లో బక్రీద్ సందర్భంగా దువా చేశారు. అనంతరం పేదలకు తమ వంతు ఆర్థికసాయం అందజేసి భక్తిభావాన్ని చాటుకున్నారు. ముస్లిం సోదరులు, చిన్నారులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు.

అవుకు: మండల పరిధిలో ముస్లిం సోదరులు గురువారం బక్రీద్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కుర్బానీ గొప్పతనాన్ని ముస్లిం సోదరులకు వివరించారు. పట్టణ సమీపంలోని కొండమీద ఉన్న ఈద్గా మైదానంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలు ఒకరినొకరిని ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక చల్లా కార్యాలయం వైఎస్సార్‌సీపీ నేత చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలను తెలిపారు.

కొలిమిగుండ్ల: రంజాన్ తర్వాత ముస్లిం సోదరులు అత్యంత ఘనంగా జరుపుకునే పండుగ బక్రీద్. ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం త్యాగానికి ప్రతీక గా బక్రీద్ పండుగను జరుపుకోవడం ఆనవాయితీ. గురువారం పండుగను పురస్కరించుకొని మండల కేంద్రం కొలిమిగుండ్లతోపాటు గ్రామాల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా మసీదుల్లోని మత పెద్దలు బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు.

బేతంచెర్ల: మండలంలో బక్రీద్ వేడుకలు ఘనంగా జరిగాయి. బేతంచెర్ల పట్టణంలోని ముస్లింలు కొలుములపల్లె రహదారిలోని ఈద్గాలో మండల ఖాజీ నూర్ అహ్మద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నూర్ అహ్మద్ బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా గ్రామాల్లోనూ ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

డోన్ : బక్రీద్ వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. డోన్‌తోపాటు గ్రామాల్లో మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పవిత్రమైన బక్రీద్‌ను పురస్కరించుకొని పలువురు ముస్లింలు కుర్బానీ నిర్వహించారు. మసీదుల వద్ద దానధర్మాలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



కోవెలకుంట్లలో బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తున్న మత పెద్ద



ముస్లిం సోదరులతో కలిసి కేక్‌ను కట్ చేస్తున్న కాటసాని ఓబులరెడ్డి

బనగానపల్లెరూరల్: బనగానపల్లెతోపాటు గ్రామా ల్లో గురువారం బక్రీద్ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య జరిగాయి. ముస్లిలు మసీదులు,ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక నమాజ్ చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బనగానపల్లె పట్టణంలోని ఈద్గానగర్ కాలనీలోని ఈద్గా, భానుముక్కల ఈద్గాలకు ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున్న వెళ్లి సామూహిక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా బక్రీద్ ప్రాముఖ్యతను మత పెద్దలు వివరించారు.

బనగానపల్లె: మతసామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు కాటసాని ఓబులరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహం వద్ద గురువారం కాటసాని ఓబులరెడ్డి కేక్ కట్ చేసి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు అత్తార్‌జాహేద్‌హుస్సేన్, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి మ్యోహన్‌రెడ్డి, అంబటిరవికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బేతంచెర్లలో బక్రీద్ ప్రాముఖ్యతను వివరిస్తున్న మండలఖాజీ నూర్ అహ్మద్



డోన్‌లో ప్రార్థనలకు హాజరైన ముస్లిం సోదరులు



కోవెలకుంట్లలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

ఘనంగా తొలిఏకాదశి



బేతంచెర్ల లో వేంకటేశ్వర స్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



పలుకూరు శ్రీరామేశ్వరస్వామి దేవాలయంలో శివుడికి అభిషేకం చేస్తున్న సీఐ తిమ్మారెడ్డి

బనగానపల్లెరూరల్ : మండల కేంద్రం బనగానపల్లెతోపాటు గ్రామాల్లో గురువారం తొలి ఏకాదశి పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయాలకు వెళ్లి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పలుకూరు గ్రామంలో వెలసిన శ్రీరామేశ్వర స్వామి ఆలయాన్ని బనగానపల్లె సీఐ తిమ్మారెడ్డి దర్శించుకొని శివుడికి పాలాభిషేకం చేశారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కొలిమిగుండ్ల: హైందవ సంస్కృతిలో తొలి ఏకాదశికి విశేష స్థానం ఉంది. హిందువులు తొలి పండుగగా జరుపుకుంటారు. గురువారం తొలి ఏకాదశి సందర్భంగా ఆలయాల్లో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. బందార్లపల్లె సమీపంలోని నేల బెలుం మల్లేశ్వరస్వామి ఆలయం, చింతలాయిపల్లె, యర్రగుడి, బెలుం సిద్దరామేశ్వరస్వామి ఆలయాలతో పాటు అంకిరెడ్డిపల్లెలోని గీతాశ్రమంలో ఏకాదశి వేడుకలు నిర్వహించారు.

బేతంచెర్ల : మండలంలో తొలి ఏకాదశి వేడుకలను భక్తులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఆలయాల్లో స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక చెన్నకేశవ స్వామి ఆలయంలో వెలసిన వేంకటేశ్వరస్వామికి, ఆంజనేయ స్వామికి భక్తాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి అభిశేకం, కుంకుమార్చన, మహా మంగళ హారతి భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాల వద్ద పూజలు నిర్వహించడానికి భక్తులు బారులు తీరారు.

వైభవంగా స్వాతి వేడుకలు

బేతంచెర్ల: ప్రసిద్ధి చెందిన వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీ మద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో ఆషాడ మాసం, తొలి ఏకాదశి స్వాతి వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. ఈఓ పాండురంగారెడ్డి, చైర్మన్ రామచంద్రుడు ఆధ్వర్యంలో వేదపండితులు జ్వాలా చక్రవర్తి, కళ్యాణ చక్రవర్తి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీమద్దిలేటి నరసింహస్వామికి సుప్రభాత సేవలు, ప్రత్యేక పూజలు, విశ్వక్సేనారాధన, వాసు దేవ పుణ్యహవచనం, సుదర్శన హోమం, నవ కలశస్నపనం, నరసింహహోమం, పంచామృత సహిత విశేష ద్రవ్య తిరుమంజనం, ధన్వంతరి మూల మంత్ర జపం నిర్వహించారు. అనంతరం స్వామిఅమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి, మహా మంగళహారతి గావించారు.

డోన్ : తొలి ఏకాదశి సందర్భంగా పట్టణంలోని వైష్ణవ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక వేంకటేశ్వర ఆలయంలో వేకువజాము నుంచే భక్తులు స్వామివారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ పరిసర ప్రాంతాలు జై శ్రీమన్నారాయణ, ఏడుకొండల వాడా వేంకటరమణ నినాదాలతో మారుమోగాయి. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ శర్మ, రాముశర్మల ఆధ్వర్యంలో పద్మావతి గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు పాతాళం సుబ్బారావు, రజనీకుమారి, శ్రీనివాసరావ్‌లు భక్తులకు ప్రసాద వితరణ చేశారు.



వేంకటేశ్వర స్వామి దర్శించుకునేందుకు తరలివచ్చిన భక్తులు



మహాపూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం

ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించొద్దు



ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలిస్తున్న మంత్రి బుగ్గన

డోన్ టౌన్ : అభివృద్ధి పనులను అలసత్వం చేస్తూ ప్రయాణికులకు ఇబ్బందులు కలుగజేస్తే చర్యలు తప్పవని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అధికారులను హెచ్చరించారు. గురువారం సాయత్రం స్థానిక కొత్తబస్టాండ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. పనులు నత్తనడకన సాగుతున్నందున బస్సు లు ఒకే దారిలో రాకపోకలు సాగుతున్నాయని, దీంతో ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. త్వరగతిన పనులు పూర్తి చేయించాలని, ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా చర్య లు తీసుకోవాలని ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు డీఎం శశిభూషణ్‌కు మంత్రి సూచించారు. కార్యక్రమంలో రాష్ట్రమీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏకలవ్యుడి జయంతి

బనగానపల్లెరూరల్: ఏకలవ్యుడి జయంతి సందర్భంగా స్థానిక కొండపేట కాలనీలోని సుంకులమ్మ గుడి ఆవరణలో ఆయన చిత్రపటానికి ఏరుకల సేవా సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. ఎన్జీవో కాలనీలోని ప్రియదర్శిని వృద్ధాశ్రమం లోని వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఏపీ ఏరుకల సేవా సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఈసారి కుమార్, మండల అధ్యక్షులు ఈసారి రాముడు పాల్గొన్నారు.



వృద్ధులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేస్తున్న ఏరుకల సేవా సంఘం నాయకులు

శరవేగంగా డబుల్ రోడ్డు పనులు





ముద్దవరం కనుమ వద్ద కొనసాగుతున్న కొండ తొలుచు పనులు,కొలుములపల్లె వరకు పూర్తయిన డబుల్ రహదారి

బేతంచెర్ల: మండల కేంద్రమైన బేతంచెర్ల నుంచి వెల్దుర్తి మండలం రామళ్ల కోట వరకు డబుల్ రహదారి నిర్మాణానికి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో రూ.42 కోట్లు మంజూరయ్యాయి. ప్రస్తుతం బేతంచెర్ల నుంచి కొలుములపల్లె మీదుగా ముద్దవరం కనుమ వరకు డబుల్ రహదారి పనులు పూర్తయ్యాయి. ముద్దవరం కనుమ నుంచి రహదారి, బ్రిడ్జి నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ రహదారి నిర్మాణ పనులు పూర్తయితే రెండు మండలాల ప్రజలకు రాకపోకలకు సౌకర్యంగా ఉంటుంది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



రూ.35లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం కార్యాలయం



రూ.21.80లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం

- నేడు సచివాలయ, ఆర్బీకే నూతన భవనాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

ప్రభుత్వ భవనాలు ముస్తాబు

బనగానపల్లె : మండల పరిధిలోని యాగంటిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ కార్యాలయాల భవనాలు ముస్తాబయ్యాయి. ఈ భవనాలను శుక్రవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించనున్నట్లు సర్పంచ్ బండివరలక్ష్మీ, వైఎస్సార్‌సీపీ నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. రూ.40లక్షలతో గ్రామ సచివాలయం, రూ.21.80లక్షలతో రైతుభరోసా కేంద్రం, రూ.35లక్షలతో ఐదు సీసీ రోడ్లు నిర్మించినట్లు వారు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీపీ మానసవీణ, జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీసుబ్బమ్మతో పాటు అన్నిశాఖల అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు.

రేపు సచివాలయ భవనం ప్రారంభోత్సవం

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని నందిపాడు లో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం శనివారం ప్రారంభోత్సవం చేసేందు కు సర్పంచ్ గుర్విరెడ్డి ఆధ్వర్యంలో అన్ని ఏర్పా ట్లు పూర్తి చేశారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి హాజరు కానున్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరు కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.

యువత నైపుణ్యాభివృద్ధే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



సమావేశంలో పాల్గొన్న యువత

- ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

డోన్ టౌన్ : యువత నైపుణ్యాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్కిల్ హబ్‌లు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, అసెంబ్లీ వ్యవహారాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణా శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి గుర్తు చేశారు. మండల కేంద్రం ప్యాపిలిలోని శ్రీలక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'యువత కోసం బుగ్గన' కార్యక్రమానికి మంత్రి బుగ్గన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. యువత విద్యలో రాణించినప్పుడే జీవితంలో ఎదుగుతారన్నారు. విద్యారంగానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, యువత నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు స్కిల్ హబ్‌లు ఏర్పాటు చేసిందన్నారు. నిరుద్యోగులకు అనుకూలమైన రంగాలల్లో స్వల్ప, దీర్ఘ కాలిక కోర్సుల్లో శిక్షణ ఇవ్వడంతో పాటు ఉద్యోగవకాశాలు కల్పిస్తున్నాం అని గుర్తు చేశారు. ఇందులో భాగంగా డోన్ నియోజకవర్గంలో ప్రభుత్వ ఐటీఐలో హాస్టల్ వసతితోపాటు వృత్తివిద్యా కోర్సులు, కియా కంపెనీ స్కిల్ హబ్, బేతంచెర్లలో పాలిటెక్నిక్ కళాశాల, కొత్తకోట వద్ద ఐటీడీఆర్ డ్రైవింగ్ స్కూల్, ప్యాపిలి మండలంలో గొర్రెల పెంపకం కేంద్రం, పశు పెంపక శిక్షణా కేంద్రం, పాలిటెక్నిక్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ తదితర వాటిని ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. అదేవిధంగా డోన్ పట్టణ సమీపంలో బాలికలకు బీసీ గురకుల పాఠశాలులు, కళాశాలలు, బేతంచెర్లలో బాలురకు గురుకుల పాఠశాలల ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహాన్ని యువత సద్వినియోగం చేసుకుని జీవితంలో స్థిర పడాలని, ఇతరులకు ఆదర్శంగా నిలువాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్రమీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరాంరెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, జేసీఎస్ కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డి, ఉప సర్పంచ్ చిట్టిరెడ్డి, ఏపీసీసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, మాజీ జెడ్పీటీసీలు దిలీఫ్‌చక్రవర్తి, నాగభూషణంరెడ్డి, డోన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్‌లు మెట్టుపల్లి వెంకటేశ్వరరెడ్డి, చంద్రన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు చిన్నపూజర్ల రామచంద్రారెడ్డి, పెద్దపూజర్ల భాస్కర్‌రెడ్డి, కొండయ్య, సింగిల్ విండో అధ్యక్షుడు అలేబాద్‌బాలయ్య, బోరెడ్డి రాము, కేడీసీసీ డైరెక్టర్ సీమ సుధాకర్ రెడ్డి, యుజవజ నాయకులు బోరెడ్డి రఘు, షాషా, సాగర్, విఘ్నేశ్వరరెడ్డి,కమతం పుల్లారెడ్డి, ఎంఎస్ఆర్ అనీల్, ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

మంత్రికి ఘన స్వాగతం : 'యువత కోసం బుగ్గన' కార్యక్రమానికి వచ్చిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి యువతతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి కాన్వాయ్ వెంట యువత బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మంత్రిని యువకులతో పాటు మజీద్ కమిటీ చైర్మన్ మస్తాన్‌లు చద్దర్, పట్టుశాలువ,గజ మాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

అభివృద్ధి పనుల పరిశీలన :

పట్టణంలో జరుగుతున్న శ్రీచెన్నకేశవస్వామి ఆలయం అభివృద్ధి, ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణ పనులను మంత్రి బుగ్గన పరిశీలించారు. శ్రీచెన్నకేశవస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్, పార్కు నిర్మాణం, వెంగళాంపల్లె చెరువు అభివృద్ధిపనులు, బోటింగ్ అండ్ రెస్టారెంట్ పనులను మంత్రి పరిశీలించారు. పనులు మందకొడిగా సాగుతున్నాయని అధికారులపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల వేగం పెంచాలని, అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని ఈ సందర్భంగా మంత్రి హెచ్చరించారు.

పంటల బీమా జాబితా ప్రదర్శన

డోన్ టౌన్: సచివాలయాల్లో పంటల బీమాకు అర్హులైన రైతులు జాబితా సిద్ధమైందని ఏఓ అధికారి అబ్దుల్ షఫీ గురువారం తెలిపారు. 2022కు సంబంధించిన రైతుల జాబితాను సచివాలయాల నోటీసు బోర్డుల్లో ప్రదర్శించాలని సిబ్బందికి సూచించామని చెప్పారు. డోన్ మండలంలో వేరుశనగ, పత్తి సాగు చేసిన రైతులకు బీమా వర్తించినట్లు ఆయన తెలిపారు.



రూ.35లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు



రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ నూతన భవనం

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



నూతన కార్యవర్గం సభ్యులను అభినందిస్తున్న దృశ్యం

బేతంచెర్ల: సమాజసేవను సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ చిన్నప్పరెడ్డి , అసిస్టెంట్ గవర్నర్ సముద్రాల మద్దిలేటి స్వామి అన్నారు. స్థానిక రోటరీ కమ్యూనిటీహాలుల్లో రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జశ్వంత్ రెడ్డి, సునీల్ కుమార్ ఆధ్వర్యంలో 2023–24 నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చిన్నప్పరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ సముద్రాల మద్దిలేటి స్వామి రామేశ్వర్‌రెడ్డి, శ్రీధర్‌లతో పాటు కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు గౌరి హుసేన్‌రెడ్డి, గుండాగోపాల్, విజయనాగరాజు, సత్తార్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.